ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.5। కనిష్ఠం 19.2

నిజామాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 23 డిసెంబరు 2024

నేడు రైతు నిరసన కార్యక్రమాలు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న రైతు నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఏఐయూకేఎస్ జాతీయ నాయకుడు వి.ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి బి.దేవరాం కోరారు. ఆదివారం నగరంలో నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రద్దు చేసిన మూడు నల్ల చట్టాలను తిరిగి తెరిచి అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నానికి నిరసనగా నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు.


ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ధన్‌పాల్, కలెక్టర్ తదితరులు

జిల్లాను వైద్య సేవల హబ్‌గా మార్చాలి

- అలసత్వం కారణంగా జీజీహెచ్ పూర్వవైభవాన్ని కోల్పోయింది
- ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి
- ప్రభుత్వ వైద్యులు ప్రైవేటు క్లినిక్‌లకు పరిమితమైతే సహించేది లేదు
- ఆసుపత్రిలో వైద్యులు విధులకు గైర్హాజరవుతున్నారు
- తీరు మార్చుకోకపోతే చర్యలు
- వంద రోజుల ప్రణాళికతో పనితీరులో మార్పు కనిపించాలి
- ఆసుపత్రులన్నింటికీ అవసరమైన సదుపాయాలను సమకూరుస్తాం
- సమీక్షా సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్‌పై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆగ్రహం
- ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్‌లను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పానికి అనుగుణంగా నిజామాబాద్ జిల్లాను వైద్య సేవల హబ్‌గా తీర్చిదిద్దాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రూ.38.75 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ యూనిట్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, మేయర్ దండు నీతూ కిరణ్‌లతో కలిసి ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య సేవలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్ర ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేసి రోగులను పలుకరించారు. వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్‌లో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వైద్య సేవల స్థితిగతులపై వైద్యశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

మిగతా 8వ పేజీలో...

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మోక్షం

- అమృత్ పథకం కింద కార్పొరేషన్ పరిధిలో ఇంటి కనెక్షన్లను ఇచ్చేందుకు నిర్ణయం
- రూ.162 కోట్లతో టెండర్లను ఖరారు చేసిన అధికారులు
- రెండేళ్లలోపు పనులు పూర్తి చేసే విధంగా ఏర్పాట్లు




నగరంలో అండర్‌గ్రౌండ్ పనులను చేపడుతున్న సిబ్బంది (ఫైల్)

నిజామాబాద్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిజామాబాద్ నగర కార్పొరేషన్ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మోక్షం లభించింది. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఈ పనులను అమృత్ పథకం కింద చేపడుతున్నారు. నగరం పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం గతంలో పైప్‌లైన్‌లు వేయగా మిగతా పనులను ఈ పథకం కింద చేపడుతున్నారు. పైప్‌లైన్‌లను కలపడంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సక్రమంగా పనిచేసే విధంగా చూసేందుకు 162 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. ఇప్పటికే ఐదు నెలల క్రితం టెండర్లు పూర్తి చేసిన అధికారులు పనుల కోసం కాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచుతున్నారు. రెండేళ్ల కాలంలో పనులు పూర్తి చేయడంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని వినియోగంలోకి తెచ్చేందుకు కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. త్వరగా పనులను పూర్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు.

13ఏళ్ల క్రితం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పథకం పనులకు శ్రీకారం

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 13ఏళ్ల క్రితం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పథకాన్ని ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. అప్పటి ప్రభుత్వం నిజామాబాద్ నగరం పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం సుమారు రూ.220 కోట్లతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. నాలుగేళ్ల క్రితం డ్రైనేజీ పనులను పూర్తి చేశారు. దీనికోసం బైపాస్ రోడ్‌తో పాటు ఎల్లమ్మగుట్ట పరిధిలో రెండు ఎస్‌టిపిల్ కూడా ఏర్పాటు చేశారు. నగరం పరిధిలోని మెయిన్ సిటీలోని 65వేల ఇళ్లకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించిన పైప్‌లైన్‌లను వేశారు. నగరం విస్తీర్ణమై శివారు కాలనీలు, శివారు గ్రామాలు నగరం పరిధిలో కలిసిన ముందుగా నిర్ణయించిన ప్రకారం పనులను దాదాపు ఎనిమిదేళ్ల పాటు చేసి పూర్తి చేశారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాలుగేళ్ల క్రితం పూర్తి చేసిన వాటికి సంబంధించిన పైప్‌లైన్‌ల జాయింట్‌లను కలపలేదు. ఇళ్లు ఇళ్లకు కనెక్షన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ఇవ్వలేదు. నిధులు లేక పనులను నిలిపివేశారు. దాదాపు నాలుగేళ్ల పాటు వాయిదా వేశారు. అమృత్ పథకం కింద నిధులు రావడంతో మళ్లీ పనులను చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ పథకం కింద 162 కోట్లతో పాటు ఇంటింటికి కనెక్షన్ ఇవ్వడంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని వినియోగంలోకి తెచ్చేందుకు నిర్ణయించారు. టెండర్లను పిలవడంతో పాటు పెద్ద కంపెనీకి కట్టబెట్టారు. ఈ పనుల కోసం ఐదు నెలల క్రితం ఒప్పందాలు కాగా, ప్రస్తుతం పనులు చేపట్టేందుకు ఆ కంపెనీకి చెందిన వారు నగరం పరిధిలో సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే పూర్తి కాగానే ఇళ్లు ఇళ్లకు కనెక్షన్ ఇవ్వనున్నారు. నగరం పరిధిలో 65వేల ఇళ్ల పరిధిలో అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ వేసినా కనెక్షన్ ఇవ్వకపో

మిగతా 8వ పేజీలో...



హరితహారం చెట్ల నరికివేత

- ప్రధాన రహదారుల వెంట నరికివేస్తున్న రైతులు, ట్రాన్స్‌కో సిబ్బంది
- పట్టించుకోని అధికారులు

7

భారీ వాహనాలతో కుంగుతున్న కల్వర్టు



- పదిహేను రోజులుగా మొరం టిప్పర్ల రాకపోకలు
- ధ్వంసమవుతున్న రహదారులు

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంపీ అర్వింద్

- నిజామాబాద్, జగిత్యాలలో నవోదయల ఏర్పాటుకు స్థలాలు ఇవ్వాలని వినతి

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయల ఏర్పాటు చేస్తూ ఇటీవల కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న దృష్ట్యా ఈ రెండు జిల్లాలల్లో ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందజేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌తో కలిసి ఆయన సీఎంను కలిశారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మాధవనగర్ ఆర్వోబీ 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని, అడవిమామిడిపల్లి ఆర్వోబీ పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ గత ప్రభుత్వం నిధులను మళ్లించిందని సీఎంకు తెలిపారు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనివల్ల పనుల్లో జాప్యం జరుగుతుందని అదేవిధంగా ఇతర ఆర్వోబీల పరిస్థితిని కూడా సీఎంకు తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టు పనులకు సంబంధించి ఓఎల్‌ఎస్ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. తమ విజ్ఞప్తులపై సీఎం సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ ధన్యవాదాలు తెలిపారు.


సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీ అర్వింద్

గుత్పలిఫ్ట్ ద్వారా 34,650 ఎకరాలకు సాగునీరు

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నందిపేట, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 34వేల 650ఎకరాలకు యాసంగి పంటలకు సాగు నీరు అందిస్తామని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఉమ్మెడ పాత గ్రామం శివారులో గోదావరి నది ఒడ్డున నిర్మించిన అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ లిఫ్ట్ ద్వారా ఆర్మూర్ నియోజక వర్గంలోని నందిపేట, మాక్లూర్, ఆలూర్, బాల్కొండ నియోజక వర్గంలోని వేల్పూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని జక్రాన్‌పల్లి మండలాలకు సాగు నీరు అందుతుందని వివరించారు. ఆయా మండలాల్లోని చివరి ఆయకట్టు వరకు సాగు నీటిని అందేలా చూడాలని అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం 545 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తారని, అవసరం మేరకు మరింత నీటిని అధికారులు విడుదల చేస్తారని తెలిపారు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తేనే బాగుంటుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల అధికారులు, బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాయరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నాగ సురేష్, రైతు నాయకులు నాగ తారక తదితరులు ఉన్నారు.


స్విచ్ ఆన్ చేసి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

చిత్రపరిశ్రమను ప్రోత్సహించిందే కాంగ్రెస్

- సీఎం రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు మానుకోవాలి
- టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చిత్రపరిశ్రమను తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రోత్సహించిందని అందువల్లే హైదరాబాద్‌లో పద్మాలయ, రామానాయుడు స్టూడియోలు ఏర్పాటయ్యాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. చిత్రపరిశ్రమపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించడం విడ్డూరమన్నారు. నిజామాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మద్రాస్ నుంచి చిత్రపరిశ్రమను హైదరాబాద్‌కు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తే ఎవరైనా ఒకటేనని సినీ ప్రముఖులైనా ఎవరైనా ప్రభుత్వం దృష్టిలో ఒక్కటేనన్నారు. అల్లు అర్జున్ సంధ్య థియేటర్‌కు వెళ్లిన ఘటనలో మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని వారి గురించి మాట్లాడకుండా బీఆర్ఎస్, బీజేపీలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. అసెంబ్లీలో సీఎం అల్లు అర్జున్ అరెస్టు విషయం మాట్లాడితే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని చిత్రపరిశ్రమపై తమ ప్రభుత్వానికి ఎలాంటి కక్ష సాధింపు లేదని ఆయన స్పష్టం చేశారు. ఫార్ములా రేస్ కేసులో కేటీఆర్ జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన అన్నారు. కేసులకు బయపడేది లేదని చెప్పిన కేటీఆర్ ఎందుకు కోర్టు మెట్లు ఎక్కాడో జవాబు చెప్పాలన్నారు.


మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

అధికారికంగా వెంకటస్వామి వర్ధంతి

- వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ఆదివారం అధికారికంగా వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్ కిరణ్‌కుమార్, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశవేణు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు బలహీన అనగారిన వర్గాల కోసం కృషి చేశారని అన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వర్ధంతి వేడుకలను నిర్వహిస్తుందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంకటస్వామితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్‌డివో రాజాగౌడ్, కలెక్టరేట్ ఏవో ప్రశాంత్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


వెంకటస్వామి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి, కలెక్టర్, తదితరులు

భక్తిప్రపత్తులతో ఆరట్టు

- శోభాయమానంగా అయ్యప్ప ఊరేగింపు
- పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, మేయర్

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్వామియే శరణం అయ్యప్ప భక్తవరప్రదాయని శరణమయ్యప్ప.. అంటూ భక్తుల అయ్యప్ప నామస్మరణతో ఆరట్టు ఉత్సవం భక్తిప్రపత్తులతో సాగింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై అయ్యప్ప విగ్రహాన్ని ఉంచారు. ఆలయ కమిటీ ప్రతినిధులు అయ్యప్ప గురుస్వాములు పూజలు నిర్వహించి శోభాయాత్ర ఊరేగింపును ప్రారంభించారు. శోభాయాత్రలో అయ్యప్ప భక్తులు భక్తిపాటలు,

మిగతా 8వ పేజీలో...


ఆరట్టు శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న భక్తులు

విద్యార్థులు గణితం అంటే భయపడొద్దు

● మండల విద్యాశాఖ అధికారి నాగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గణితం అంటే భయాన్ని వీడి ఆసక్తిని పెంచుకోవాలని బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య అన్నారు. ఆదివారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా విజయ సాయి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రహేళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ యొక్క గొప్ప తనాన్ని వివరించారు. నిజ జీవితంలో గణితం యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ గణితం బోధించే ఉపాధ్యాయులను స్మరించారు. గణితం ద్వారా ఆలోచన శక్తిని పెంపొందించుకోవచ్చని, సృజనాత్మకతను పదును పెట్టేది గణితం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమ్మెకు పీడీఎస్‌యూ మద్దతు



కస్తూర్బా విద్యార్థులతో కలిసి మద్దతు తెలుపుతున్న జిల్లా అధ్యక్షుడు నరేందర్

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని కస్తూర్బా పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి మద్దతు తెలుపుతున్నట్టు జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15రోజులుగా సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత, సరైన వేతనం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోవడం సరైన విధానం కాదని అన్నారు. సమ్మె వల్ల విద్యార్థులు నష్టపోతున్నారని, రాబోయే పరీక్షలకు సమయం దగ్గర పడుతుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నష్టం జరుగకుండా చూడాలని తెలిపారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే వేల మంది విద్యార్థులతో కలిసి ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ఏరియా అధ్యక్షుడు అనిల్, ఏరియా కార్యదర్శి నితిన్, నాయకులు మమత, సాయిరాం, నవనీత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాక వర్ధంతి



భీమ్‌గల్‌లో కాక చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భీమ్‌గల్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాలనుసారం ఆదివారం పట్టణ కేంద్రంలోని పురపాలక కార్యాలయంలో స్వర్గీయ గడ్డం వెంకట స్వామి (కాక) వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ సాధన కోసం కాక చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, ఇన్‌చార్జ్ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఓంకార్, కంప్యూటర్ ఆపరేటర్ హరీష్, మధు, వికాస్, ప్రవీన్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: రుద్రూరు మండల కేంద్రంలోని ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఆదివారం మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకట స్వామి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వెంకట స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి అసోసియేట్ డీన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాజీ కేంద్ర మంత్రి వెంకట స్వామి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



కోటగిరిలో..

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవీపేట,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): రెంజల్ మండలం బాగేపల్లి 132కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని నవీపేట సెక్షన్ మరమ్మతులలో భాగంగా సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని అన్నారు. నవీపేట, రాంపూర్, కోస్లీ, యంచ, కమలాపూర్, మల్కాపూర్‌లోని 33/11 సబ్ స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

యంచ ఎత్తిపోతల ఆధునికీకరణకు నిధుల మంజూరు

నవీపేట,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచ ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు 39.50లక్షల నిధుల మంజూరయ్యాయని ఎత్తిపోతల పథకం చైర్మన్ బాపురావు తెలిపారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకంకు సంబంధించిన రెండు మోటార్లు, పంపులు పాడైపోయ్యాయని అన్నారు. మంజూరైన నిధులతో నూతనంగా రెండు మోటార్లు, పంపులతో పాటు ఇతర పరికరాలను సమకూర్చడం జరుగుతుందని ఆయన వివరించారు. యంచ ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు 39.50లక్షల నిధులు మంజూరు చేయించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా లక్ష్మీనర్సయ్య

ఆర్మూర్‌టౌన్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జడ్పీహెచ్‌ఎస్ బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి.లక్ష్మీనర్సయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ తమ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజగంగారెడ్డి, ట్రెజరర్ గిరిధర్‌గౌడ్, మోహన్, తుకారాంలకు ధన్యవాదాలు తెలిపారు.

అమిత్‌షాను హోం మంత్రి పదవి నుంచి తొలగించాలి

● పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద తీవ్ర ఉద్రిక్తత ● అమిత్‌షా దిష్టిబొమ్మను రహదారిపై తీసుకెళ్లడంపై తోపులాట



పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత నాయకులు



పోలీసులకు దళిత సంఘాల నాయకుల మధ్య తపులాట

మెండోర, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పి మంత్రి పదవి నుంచి తొలగించాలని దళిత సంఘాల నాయకులు సావెల్ గంగాధర్, తలారి గంగాధర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం పోచంపాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద అంబేడ్కర్ పై అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ నిరసన తెలిపి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ భారత నిర్మాణ అంబేడ్కర్ రూపొందించిన భారతరాజ్యాంగం గురించి ప్రస్తావించిన అమిత్‌షా తీరు తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారని అన్నారు. అమిత్‌షా అంబేడ్కర్ పేరును అవమానిస్తూ పార్లమెం ట్‌లో ప్రస్తావించడం భారత జాతికి అవమానించడమేనని పేర్కొన్నారు. అంబేదకర్ లేకపోతే హోం మంత్రిగా పదవిలో ఉన్నవంటే దానికి కారణం అంబేడ్కర్ పెట్టిన బిక్ష అనే విషయాన్న గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు కమలాకర్, సురేష్,రాజు,గణేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

● దళిత నాయకులు పోలీసుల మధ్య తోపులాట

అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ర్యాలీ చేరుకోగానే అమిత్‌షా దిష్టిబొమ్మను జాతీయ రహదారిపై తీసుకెళ్ళడానికి దళిత సంఘాల నాయకులు ప్రయత్నించగానే పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆర్మూర్‌రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి దళిత సంఘాల నాయకులకు సర్ది చెప్పారు. జాతీ రహదారిపై దిష్టిబొమ్మ వద్దకు అనుమతిలేదని చెప్పిన వినకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించడంతో అమిత్‌షా దిష్టిబొమ్మను పోచంపాడ్ ఎక్స్‌రోడ్ వద్ద అంబేడ్కర్ విగ్రహం ముందు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసన ర్యాలీ లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా ఆర్మూర్‌రరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, బాల్కొండ, ముప్కాల్, మోర్తాడ్ ఎస్సీలు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

రెంజల్: రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే కేంద్ర మంత్రిగా నేడు పదవిని అనుభవిస్తూ అంబేడ్కర్‌ను అవమానిస్తే చూస్తూ ఊరుకునేది లేదని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి హెచ్చరించారు. ఆదివారం రెంజల్ మండల కేంద్రంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ అంబేడ్కర్‌ను అవమానపర్చడం సిగ్గుసిగ్గు అంటూ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానపర్చిన మంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా అంబేడ్కర్‌ను అవమానపర్చేలా వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అమిత్ షా భారత రాజ్యాంగం ప్రకారం ఎంపీగా ఎన్నికైన కేంద్రమంత్రిగా చెలామణి అవుతున్నారంటే అది అంబేడ్కర్ పుణ్యమేనని గుర్తించుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు బోగిడి రవి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు గైని కిరణ్, గ్రామ అధ్యక్షుడు గైని సాయిలు, దేవరాజు, ఆనంద్, అబ్బయ్య, ప్రభాకర్, మదన్, గంగాధర్, శేఖర్, ప్రసాద్, మహేందర్, శివ కుమార్, సాయిలు, రమేష్, సంతోష్, నారాయణ, భూమయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



రెంజల్‌లో..



వేల్పూర్‌లో..

వేల్పూర్: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్‌పై పార్లమెంట్‌లో అనుచిత వ్యాఖ్యాలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని వేల్పూర్ మండల అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం వేల్పూర్‌లోని శివాజీ మహరాజ్ విగ్రహం వద్ద ఆయన సంఘ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈనెల 17న పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యాలపై దేశప్రజలకు క్షమాపణ చెబుతూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా ఆర్టికల్ -72 వాచ్-2 ప్రకారం అమిత్‌షాను రాష్ట్రపతి తక్షణమే బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి బాబురావు, సలహదారులు అశోక్, అజయ్, గంగాధర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నందిపేటలో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



కమ్మర్‌పల్లిలో ..

నందిపేట, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆదివారం నందిపేట, డొంకేశ్వర్ మండలాలలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నాగ సురేష్, డొంకేశ్వర్ మండల అధ్యక్షుడు సురేందర్, నాయకులు గాండ్ల నర్సాగౌడ్, నాగ తారక, సూది సాయికుమార్, అరుట్ల రమేష్, రాజు, హరీష్ గౌడ్, నందిపేట, డొంకేశ్వర్ మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కమ్మర్‌పల్లి, డిసెంబరు 22: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి గ్రామానికి చెందిన బాధిత కుటంబాలకు మంజూరైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. వివిద కారణాలతో అనారోగ్యపాలై ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్సలు చేయించుకున్న వీరికి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రత్యేక చొరవతో సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామానికి చెందిన కృష్ణగౌడ్‌కు 60 వేలు, లావణ్యకు 32 వేల, సరస్వతికి 10 వేల 500,మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి, నాయకులు బుచ్చిమల్లయ్య, నిమ్మ ప్రసాద్, ఊట్పూర్ ప్రదీప్, పాష, సింగిరెడ్డి శేఖర్, సుంకెట శ్రీనివాస్, పాలెపు గంగారాం, ప్రతాప్, శేఖర్, సుంకరి గంగాధర్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



డొంకేశ్వర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘ సభ్యులు

డొంకేశ్వర్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండలంలోని నూత్‌ఎల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాలను ఆదివారం ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటికో బోనాలతో నెత్తిపై ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పిల్లపాపలు, పంటలు చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. హాజరైన ఎమ్మెల్యేకు గౌడ కులస్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రలో సకాలం బంద్

● ఆగిపోయిన మధ్యాహ్న భోజన బిల్లులు, నిలిచిపోయిన ఆన్‌లైన్ సేవలు
● మండల విద్యావనరు కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది ప్రభావం

జక్రాన్‌పల్లి,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత 13రోజుల నుంచి సమగ్ర శిక్షలో పని చేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు, ఎం ఆర్‌సీ, సీఆర్‌పీ సిబ్బంది సమ్మె చేసున్నారు. దీంతో పీఎం పోషన్, ట్రెజరీకి సంబంధించిన మధ్యాహ్న భోజన బిల్లులు నిలిచిపోయాయని వంట ఏజెన్సీ నిర్వాహ కులు తెలిపారు. విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం అందించే వంట కార్మికుల బిల్లులను ప్రతీనెల బ్యాంకులకు పంపించి ఈ బిల్లుల ను మండల విద్యాధికారి కార్యాలయంలో పని చేసే డెటా ఎంట్రీ ఆపరేటర్‌లు ఆన్‌లైన్ చేసి ట్రెజరీకి పంపిస్తారు. జిల్లా లోని ప్రతీ మండ లంలో సుమారు 50నుంచి 150వరకు వంట కార్మికులు ఉంటారని తెలి పారు. ఈ అకౌంట్ లలో బిల్లులు జమ చేయా ల్సి ఉంటుంద న్నారు. ఈ సమ్మె వల్ల మండల విద్యాధికారుల ఆయా మండలాల్లో పనులు నిలిచిపోతున్నా యన్నారు. అలాగే మధ్యాహన భోజన బియ్యం ఇండెంట్ ఆన్‌లైన్ చేసే వారు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీరోజు నిర్వహించే ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయ న్నారు. మరో వైపు కేజీబీవీలు, భవిత సెంటర్ లు పాఠశాలల్లో బోదన లేక విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరిం చాలని కోరుతున్నారు.

ఆలూర్‌లో ఘనంగా మల్లన్నస్వామి జాతర



ఆలూర్‌లో మల్లన్నస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

పెర్కిట్ డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్నస్వామి (కండె రాయుడు) జాతర, రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. డప్పులు, డోలు వాయిద్యాలతో భక్తులు రథం (షిడే)ను ఆలయం చుట్టు 17సార్లు ప్రదక్షిణలు చేశారు.. ఈ జాతరకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పి.వినయ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు బార్ల ముత్యం, వీడీసీసభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రోడ్డంత దుమ్ము.. వెళ్లాలంటే దమ్ము



దుమ్ము ధూళితో నిండిపోయిన కోటగిరి-బస్వాపూర్ రహదారి

కోటగిరి,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): గుంతలు, కంకర రహదారులపై రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో కేవలం ఒక కిలో మీటరు రహదారిపై కంకర వేసి వదిలి వేయడంతో దుమ్ము, ధూళికి రహదారికి ఇరువైపులా ఉన్న ప్రజలు, ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోటగిరి, బస్వాపూర్ రహదారిలో సుమారు 800మీటర్ల రోడ్డు నిర్మాణానికి 75లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. కోటగిరి, పొతంగల్, రుద్రూరు ప్రధాన రహదారి నుంచి బస్వాపూర్ రహదారిలో 800మీటర్ల బీటీ రోడ్డు నిర్మించాల్సి ఉంది. గత 15ఏళ్ల క్రితం 10కిలో మీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టిన 800మీటర్ల రహదారి పనులు నిలిచిపోయ్యాయి. ఈ రహదారిని పూర్తి చేసేందుకు 75లక్షలు మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏడాది క్రితం రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మించారు. బీటీ రోడ్డు పూర్తి చేసేందుకు కంకర వేశారు. నాటి నుండి నేటి వరకు రహదారి నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి వెంట కోటగిరి, ఎక్లాస్‌పూర్, సుద్దులం, కొత్తపల్లి, అడ్కాస్‌పల్లి, లింగాపూర్‌తో పాటు బీర్కూర్ మండల ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. 800మీటర్ల రహదారిలో ప్రయాణం చేయాలంటే దుమ్ము, ధూళికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం గ్రామ పంచాయతీ అధికారులు దుమ్ము, ధూళిని అరికట్టేందుకు రోడ్డుపై ట్యాంకర్ ద్వారా నీటితో తడిపి అరికట్టాల్సి ఉన్న నిధుల లేమీతో అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లు దుమ్ము, ధూళితో నిండిపోయి అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

డిచ్‌పల్లి,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి):24సంవత్సరాల ఉపాధ్యాయ పండితుల కళలను నేరవేర్చిన ప్రభుత్వానికి ఈ నెల 29న న్యూ అంబేడ్కర్ భవన్ తిలక్ గార్డెన్ ఆవరణ లో కృతజ త సభ నిర్వహి స్తున్నట్లు అధ్యక్షుడు జమిముళ్ల కార్యదర్శి రమణచారి, సహకార్యదర్శిశాలిని, ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, హిందీ, ఉర్దూ పదోన్నతులు పొందిన పండితులు ఈ సభకు హాజరు కావలని వారు కోరారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేను పండిత సంఘప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, శివనా గమని, నరేశ్ రావు, ప్రవీన్ కుమార్, నగేశ్, పాల్గొన్నారు.

గాయపడ్డ పెద్దన్న గౌడ్

డిచ్‌పల్లి,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి శివారులో ఎఫ్‌సీఐ గోదాముల వద్ద రోడ్డు గుంతల మయంగా మారడంతో డిచ్‌పల్లి నుంచి నిజామాబాద్ వెళ్తున్న మల్లపూర్ కు చెందిన పెద్దన్న గౌడ్ ను వెనుక నుంచి మరో వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన ట్లు స్థానికులు తెలిపారు.అధికారులు వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

ఖిల్లా, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి):నగరంలోని ఐదవ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని లలితనగర్‌లో పేకాట ఆడుతున్న తొమ్మిదిమందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.14వేల8 వందల 41ల నగదును స్వాదీనం చేసుకున్నట్లు ఐదవటౌన్ ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ఖచ్చితమైన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జీ ఏసీపీ నాగేంద్రచారి నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ అంజయ్య సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. పేకాట ఆడుతున్న వారిని గుర్తించి వారిని కేసు నమోదుకు ఐదో టౌన్ పోలీసులకు అప్పగించారు.

భీమ్‌గల్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

భీమ్‌గల్‌రూరల్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ భారతి విద్యాలయం ఉన్నత పాఠశాల 2005-06 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం లింబాద్రిగుట్టపై ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 18ఏళ్ళ తర్వాత కుటుంబ సభ్యులతో సహా పూర్వవిద్యార్థులు ఆత్మీ సమ్మేళనంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా విద్యనేర్పిన గురువులను పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వవిద్యార్థులు ఒకే చోట కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసూకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అబిసింగ్, సంగీత, బద్రి, జలజ, బొప్పారం శ్రీనివాస్, కంకణాల రాజేశ్వర్, మాణిక్యశ్రీనివాస్, భాను ప్రకాష్, గణేష్, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో మాయమవుతున్న గుట్టలు


మైదానం అయిన గుట్ట


గండి మాసానిపేట్ సబ్ స్టేషన్ ప్రాంతంలో తవ్వుతున్న మొరం

- దర్జాగా తవ్వేసి మొరాన్ని తరలిస్తున్న అక్రమార్కులు
- వందలాది ట్రాక్టర్‌లతో తరలింపు
- పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు

ఎల్లారెడ్డి, డిసెంబర్ 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు ప్రాంతాల్లో గుట్టలు మాయమవుతున్నాయి. పేద, మధ్యతరగతి వాళ్ళ నిర్మాణానికి ఇతర అవసరాలకు ఎక్కడైనా మట్టి తెచ్చుకుంటే ఎన్నో ఇబ్బందులకు అధికారులు గురిచేస్తారు. గుట్టలను తవ్వి పట్టపగలే యథేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా మొరాన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు నుంచి తరలిస్తున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆశ్చర్యపోతున్నారు. వీరికి అధికారుల అండదండలు రాజకీయ నాయకులు, పలుకుబడి ఉండటం వల్లనే మరో మాఫి యా రెచ్చిపోతుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎల్లారెడ్డి పట్టణ పరిధిలో గండి మాసానిపేట్, దేవునిపల్లి, మీసంపల్లి, రాజులకుంట, అజామాబాద్, అన్నాసాగర్, వెల్లుట్లపేట, పట్టణ గ్రామాల పట్టణ పరిధిలోని గుట్టలను, కుంటలను, చెరువులలో సైతం కొంత కాలంగా మొరంను దర్జాగా తవ్వుకుంటే పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వానికి ఎలాం టి రుసుము చెల్లించకుండా అనుమతులు పొందకుండానే అక్రమం గా తవ్వకాలు చేపడుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి మండలంలోని మొత్తం 33 గ్రామాలు ఉండ గా చాలా వరకు పల్లెలో అటవీశాఖ భూములున్నాయి. వీటిలో కొన్ని పలువురు రైతులకు సంబంధించిన వ్యవసాయ క్షేత్రాలకు సమీపంలోనే ఉన్నాయి. ఆ భూముల్లో గుట్టలను తవ్వి స్థలాన్ని కలుపుకోవాలని తవ్వకాలు చేపడుతున్నారు. ఫలితంగా వృక్ష సంపద కనుమరుగవడమే కాకుండా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు అక్రమార్కులు మట్టి కోసం తవ్వకాలు చేపడుతుండడంతో పలుచోట్ల గుట్టలు పూర్తిగా అదృశ్యమయ్యాయి. ప్రభుత్వ భూమిని ఆక్రమించడానికి గుట్టలను తవ్వి చదును చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై స్థానిక నాయకులు ఫిర్యా దుచేస్తే అధి కారులు కొంత హడావుడి చేసే తరువాత పట్టించు కోవడం లేదని చెబుతున్నారు. గుట్టల తవ్వకంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.

● చర్యలు తీసుకుంటాం

అనుమతి లేకుండా గుట్టలను తవ్వితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. వ్యవసాయ భూమి సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని చూస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. మొరం, మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే తమ దృష్టికి తీసుకురావాలని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- మహేందర్,
తహసీల్దార్, ఎల్లారెడ్డి

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

- విద్యుత్ అధికారులు రారు !
- మరమ్మతులు చేయరు



ట్రాన్స్‌ఫార్మర్‌కు బండరాయి కట్టిన కృష్ణాజివాడి గ్రామస్థులు

తాడ్వాయి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు గ్రామస్తులు బండరాయిని కట్టి కాలం వెళ్లదీస్తున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నో సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఆటోమే టిక్‌గా టిప్ అవడం వలన విద్యుత్తు అంతరాయం ఏర్పడుతోంది. టిప్ కాకుండా బండరా యిని కట్టుకున్నామని గ్రామస్తులు తెలిపారు. ఏళ్ళు గడుస్తున్నా విద్యుత్తు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. ఇంకా ఎన్ని రోజులు మోయాలా ఈ బరువు అన్నట్లు చూస్తుంది. అధికారులు చూసి బండరాయిని తొలగించి సక్రమంగా పనిచేసేలా చూడాలని గ్రామస్తులు అంటున్నారు.

హరితహారం చెట్ల నరికివేత


రహదారికి ఇరువైపులా నరికివేసిన హరితహారం చెట్లు


అక్లూర్ వెళ్లే రోడ్డుకు ఇరువైపులా నరికిన హరితహారం చెట్లు

- వేల్పూర్ గ్రామాల ప్రధాన రహదారుల ఇరువైపులా చెట్లను నరికి వేస్తున్న రైతులు, ట్రాన్స్‌కో సిబ్బంది
- పట్టించుకోని అధికారులు

వేల్పూర్, డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించేందుకు రహదారులకు ఇరువైపుల హరితహారం మొక్కలు నాటారు. అవి ప్రస్తుతం చెట్లుగా ఎదిగాయి. అయితే చెట్లు ఏపుగా పెరగడం వల్ల నీడతో తమ భూమిలో పంటలు సరిగా పండడం లేదంటూ రైతులు ఒక వైపు చెట్లు నరికి వేస్తున్నారు. మరో వైపు విద్యుత్ వైర్‌ల కింది నాటిన మొక్కలు ఏపుగా పెరిగి విద్యుత్ వైర్‌లకు తగులుతూ కరెంటు సరఫరాకు అంతరాయం కలగుతున్నాయని, దీంతో ట్రాన్స్‌కో సిబ్బంది చెట్లను నరికివేస్తున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్న హడావిడిలో ముందు చూపు లేకుండా ఉపాధి హామీ పథకం సిబ్బంది విద్యుత్ లైన్‌ల ను గమనించపోవడం, అలాగే రైతుల భూములు అనుకొని మొక్కలు నాటుతూ తమ లక్ష్యాన్ని పూర్తిచేయడంతో ఈ దుస్థితి నెలకొంది. మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రధాన రహదారుల ఇరువైపుల పెరిగిన హరితహారం చెట్లు ఈ రకంగా నరికివేతకు గురవుతుండడం, మరోవైపు రైతులు చెత్తకు నిప్పంటించడం వల్ల చెట్లు కాలిపోతున్నాయి. దీంతో కోట్లా ది రూపాయల ప్రభుత్వ ఆదాయం వృథా అవుతుందని పలు వురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పచ్చలనడ్కుడ రోడ్డు ఇరువైపులా నరికివేసిన చెట్లు

బేస్‌బాల్‌లో నిజామాబాద్ జట్టు ఘనవిజయం

డిచ్‌పల్లి, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ఈ నెల 18 నుంచి 21 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో హైదరాబాద్ జట్టుపై నిజామాబాద్ జట్టు గెలపొందింది. జిల్లా జట్టు బేస్‌బాల్ సీఎం కప్ -2024 చాంపియన్‌గా గెలుపొందినట్లు టీవైవో ముత్తెన్న జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్ తెలిపారు ఆదివారం జిల్లాకు వచ్చిన క్రీడకారులను, కోచ్‌లను జిల్లా అధ్యక్షుడు వారిని సన్మానించారు. ప్రభాకర్‌రెడ్డి, మర్కంటి గంగామోహన్, సుద్దపల్లి గురుకుల ప్రిన్సిపాల్ నళిని, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ నీరాజరెడ్డి పీఈటీ స్వప్న, క్రీడాకారులు అభినందించారు.


రాష్ట్ర సీఎం కప్ బేస్‌బాల్ పోటీల్లో విజయం సాధించిన నిజామాబాద్ జిల్లా జట్టు

ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం

మద్నూర్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ధ్యానంతో మానసిక ఒత్తిడి తగ్గుతుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, పతంజలి యోగా శిష్యులు జూబ్రె సంజీవ్ అన్నారు. ప్రపంచ మొదటి ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని డోంగ్లి మండల కేంద్రంలో రెండు రోజులుగా ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ధ్యానం చేస్తే మానసిక శక్తి పెరుగుతుందని అన్నారు. ధ్యానం యోగాపై ఆయన సూచనలు చేశారు. యోగా విశిష్టత గురించి వివరించారు. మానసిక శారీరక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ధ్యానమే మార్గమని గుర్తు చేశారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు.


డోంగ్లి మండల కేంద్రంలో పతంజలి యోగా ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమం

భారీ వాహనాలతో కుంగుతున్న కల్వర్టు


నాగాపూర్ వైపు మొరంతో వెలుతున్న భారీ వాహనం


ధ్వంసమవుతున్న ఉప్లూర్ - నాగాపూర్ రహదారి

కమ్మర్‌పల్లి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి) మండలంలోని ఉప్లూర్ గ్రామం నుంచి నాగాపూర్ గ్రామానికి, వ్యవసాయతోటలకు వెళ్లే ప్రధాన రహదారి పదిహేనురోజులుగా భారీ వాహనాలు (మొరం టిప్పర్లు) రాకపోకలు సాగిస్తుండడంతో రహదారి పూర్తిగా ధ్వంసమవుతోంది. గతంలో వరదల కారణంగా ఈ రహదారి కొట్టుకుపోగా అధికారుల స్పందించకపోవడంతో నాగాపూర్ గ్రామస్తులు తమకు వ్యవసాయతోటల్లోకి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవడంతో తాత్కాలికంగా మొరం వేసుకుని ప్రమాదపు అంచులపై ప్రయాణాలు సాగించారు. విషయం తెలుసుకున్న అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నిధుల మంజూరు చేసిన పనులు ప్రారంభం కాకపోగా ప్రస్తుతం ఉన్నకాస్తా రోడ్డు భారీ వాహనాల రాకపోకలు సాగించడంతో పూర్తిగా ధ్వంసమవుతోంది. మోర్తాడ్ మండల ప్రాంతం నుంచి వరద కాలు నుంచి మొరం తరలింపు వరద కాలువ మీదుగా కమ్మర్‌పల్లి శివారు వరకు వచ్చి అక్కడి నుంచి ఉప్లూర్ రోడ్డుమీదుగా దమ్మన్నపేట్ (వడ్డరకాలని) నుంచి నాగాపూర్ రోడ్డుమీదుగా ఈ మొరం టిప్పర్లు రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో రహదారి పూర్తిగా ధ్వంసమవుతోంది. కల్వర్టువద్ద పగులు ఏర్పడింది. అధికారులు స్పందించకపోతే ఉన్నరోడ్డుకాస్త ధ్వంసమై అటు రైతులు పంట పొలాలకు, నాగాపూర్, ఉప్లూర్ గ్రామస్తులు రెండు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయని అంటున్నారు.

- ఉప్లూర్ - నాగాపూర్ రహదారి పూర్తిగా ధ్వంసం
- పట్టించుకోని అధికారులు
- ప్రయాణికులకు ఇబ్బందులు


వాహనాల రాకపోకలతో కుంగుతున్న కల్వర్టు

ఘనంగా అయ్యప్ప స్వామి పూజలు



కోటగిరిలో అయ్యప్ప స్వామి శోభాయాత్ర


భిక్కనూరులో అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

నవీపేట,డిసెంబరు22(ఆంధ్రజ్యోతి): శ్రీ అయ్యప్ప స్వామి ఆరట్టు మహోత్సవాన్ని ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి విగ్రహాన్ని ప్రత్యేకరథంలో ఉంచి పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయం నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర గ్రామంలోని పలు వీధులగుండా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి, వినాయకుడు, కుమారస్వామి, పరమశివుడు, శ్రీరాముని వేషధారణ ధరించిన చిన్నారులు శోభాయాత్రలో పాల్గొని అందరిని ఆకట్టుకున్నారు. అంతకు ముందు ఆలయంలో అయ్యప్ప స్వామికి ప్రత్యేకపూజలు, అభిషేకం, హారతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రాత్రి ఆలయంలో మహ పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్పస్వామి ఆరట్టు మహోత్సవం కన్నుల పండువగా సాగింది. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రత్యేక రథంలో ఉంచి గ్రామంలోని పలు వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. అయ్యప్ప నామ స్మరణతో శోభాయాత్ర పలువురిని ఆకట్టుకుంది. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.


నవీపేటలో...

భిక్కనూరులో అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

భిక్కనూరు: భిక్కనూరు మండల కేంద్రంలోని హరిహరపుత్ర అయ్యప్ప సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో గురుస్వాములు, అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి తీరొక్కపూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఉత్సవ విగ్రహాలను పెట్టి గ్రామంలోని ప్రధానవీధుల గుండా రంగులు చల్లుకుంటూ అయ్యప్ప పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఊరేగింపునకు హారతులతో స్వాగతం పలికి ఉత్సవవిగ్రహాల దర్శనం చేసుకున్నారు. కాగా అయ్యప్పస్వాములు ఈ మేరకు పెద్దఎత్తున్న భిక్షాటన చేశారు. అనంతరం అయ్యప్ప గురుస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లాను వైద్య సేవల హబ్‌గా మార్చాలి

(ఐదో పేజీ తరువాయి)

ఒక్కో విభాగం వారీగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఇంకా అవసరమైన సౌకర్యాలు, వైద్యులు, సిబ్బంది ఖాళీలు, వైద్య పరికరాల ఆవశ్యకత గురించి తెలుసుకున్నారు. సదుపాయాలను మెరుగుపరుస్తు ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సమీక్షలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, రాకేష్‌రెడ్డిలు మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బోరు మోటార్ల ఏర్పాటుకు అవసరమైన నిధులను తన నియోజకవర్గ నిధుల నుంచి మంజూరు చేస్తానని వెంటనే పనులు ప్రారంభించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. వైద్య సేవల విషయంలో జిల్లాకు ఇది వరకు మంచిపేరు ఉండేదని కానీ కొంత అలసత్వం కారణంగా జీజీహెచ్ పూర్వవైభవాన్ని కోల్పోయిందని తిరిగి పూర్వవైభవం కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రభుత్వ వైద్యులు విధులకు ఎగనామం పెట్టి ప్రైవేటు క్లినిక్‌లు, ప్రైవేటు ప్రాక్టిస్‌లకు పరిమితమైతే సహించేది లేదని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైద్యులు గైర్హాజరు అవుతున్నారన్న విషయం తనకు తెలుసని తీరు మార్చుకోకపోతే టాస్క్‌ఫోర్స్‌ను పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

లోపాలను సరిదిద్దుకోవాలి..

ఉమ్మడి జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహణ పరమైన లోపాలను సరిదిద్దుకొని వచ్చే ఉగాది నాటికి వంద రోజుల ప్రణాళికతో పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించేలా పనిచేయాలన్నారు. సబ్‌సెంటర్ నుంచి మొదలుకొని జిల్లా ఆసుపత్రులు, జీజీహెచ్ ఆసుపత్రులన్నింటికీ అవసరమైన అన్ని సదుపాయాలను తక్షణమే సమకూరుస్తామన్నారు. వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేసి త్వరలోనే అధునాతన వైద్య పరికరాలను మంజూరు చేస్తామని అన్నారు. ఆయా ప్రాంత ప్రజల అవసరాలను దూరభారం తదితర అంశాలను బట్టి రాష్ట్రంలో ఎన్ని ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వెళ్లేందుకు దూరభారం ఉన్నందున మధ్యలో ఉన్న నిజామాబాద్ జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య శాఖ పనితీరులో మార్పు రావాలన్నారు. జిల్లాకు వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్, ట్రామాకేర్ యూనిట్, క్యాన్సర్ చికిత్స కేంద్రాన్ని వచ్చే మూడు నాలుగు నెలల్లో మంజూరు చేసేందుకు చొరవ చూపుతామన్నారు. సోమవారం నాటికి కార్డియాలజీ డాక్టర్‌ను కేటాయిస్తామని తెలిపారు. వారం రోజుల్లో సివిల్ పనులు పూర్తి చేయాలని అవసరమైతే షార్ట్ టెండర్ పిలవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. డయాలసిస్ కోసం అదనపు



అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి

బెడ్‌లను మంజూరు చేయడం జరుగుతుందని, ఆర్‌ఎంవో పోస్టును మంజూరు చేస్తామన్నారు. సమీక్షలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డీఎంఅ డాక్టర్ వాణి, అదనపు కలెక్టర్ అంకిత్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గంగాధర్, నుడా చైర్మన్ కేశవేణు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌పై మంత్రి, ప్రభుత్వ సలహాదారులు ఆగ్రహం

ఎంసీహెచ్, క్రిటికల్ కేర్ సెంటర్లను ప్రారంభించిన అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆసుపత్రి నిర్వహణ తీరుపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆసుపత్రి గ్లాసులు పగిలిపోయి ఉండడం, ఆసుపత్రి గోడలపై చెట్లు మొలవడంపై సూపరింటెండెంట్ ప్రతిమరాజ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణ సరిగ్గా లేదంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్ఫరెన్స్ హాల్‌లో ఏసీలు పనిచేయక పోవడంపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అసహనం వ్యక్తం చేశారు. ఏడాదిగా జిల్లా ఆసుపత్రిలో సమీక్ష జరపలేదని ఇప్పటి వరకు తనకు సమావేశాలకు పిలవలేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నందిపేటలో ఆసుపత్రి, నియోజకవర్గంలో పీహెచ్‌సీలు, సీఎంసీలు ఏర్పాటు చేయాలని కోరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ట్రామాకేర్ సెంటర్‌తో పాటు చీమన్‌పల్లిలో పీహెచ్‌సీ, తిర్మన్‌పల్లిలో పీహెచ్‌సీ, మెడికల్ కళాశాల, జీజీహెచ్‌కు లింక్ బ్రిడ్జి, ఆర్టీసీ స్థలాన్ని ఆసుపత్రికి ఇచ్చేలా చూడాలని కోరారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకలకు పెంచాలని, కార్మికుల సమస్యలపై తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు ఓమయ్య, సుధాకర్‌లు మంత్రికి వినతిపత్రం అందజేశారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మోక్షం

(ఐదో పేజీ తరువాయి)

వడం వల్ల వినియోగంలోకి రాలేదు. ఎస్‌టిపిల్ నిర్మాణం చేసిన ఉపయోగం లేకుండా పోయింది. కొన్ని ఇళ్ల యజమానులు వారే డబ్బులు వెచ్చించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి కనెక్షన్ ఇచ్చుకోవడంతో వినియోగంలోకి వచ్చాయి. నగరం పరిధిలో సుమారు 10వేల మంది వరకు ఈ కనెక్షన్‌లు ఇవ్వడంతో ఈ రెండు ఎస్‌టిపిల్ పరిధిలోకి నీళ్లు వచ్చి చేరుతున్నాయి. అమృత్ పథకం కింద ఈ పనులు చేపట్టగా రెండేళ్ల సమయం వారికి ఇచ్చారు. రెండేళ్లలోపు కనెక్షన్‌లు ఇచ్చేందుకు 100కోట్ల రూపాయల వరకు వెచ్చించనున్నారు. మిగతా డబ్బులను ఐదేళ్ల పాటు ఈ కనెక్షన్‌లను మెయింటనెన్స్ చేసేందుకు వినియోగిస్తారు. అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ వేసి ఏళ్లు గడవడం వల్ల పలుచోట్ల ఆ పైప్‌లు మూసుకుపోయి ఉండటంతో సర్వే చేసి వాటిని క్లీన్ చేసేందుకు కాంట్రాక్టు కంపెనీ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. సర్వే మొత్తం పూర్తికాగానే పనులను చేపట్టనున్నారు. నగరం పరిధిలో అమృత్ పథకం కింద ఈ పనులను చేపడుతున్నట్లు ఈఈ తిరుపతి తెలిపారు. రెండేళ్లలోపు పనులను పూర్తి చేయడంతో పాటు పైప్‌లైన్‌లు ఉన్న అన్ని ప్రాంతాల్లో ఈ కనెక్షన్‌లను ఇస్తామని తెలిపారు. ఎస్‌టీపీల్ నిర్మాణం కావడం వల్ల పూర్తిస్థాయిలో వినియోగానికి తీసుకువస్తామని ఆయన తెలిపారు.

భక్తిప్రపత్తులతో ఆరట్టు

(ఐదో పేజీ తరువాయి)

భజనలతో స్వాగతం పలుకగా మహిళలు మంగళహారతులతో స్వామిజికి నిరాజనాలు పలికారు. భక్తులు అయ్యప్ప పాటలకు నృత్యాలు చేస్తూ భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. పలువురు అయ్యప్ప భక్తులు విచిత్రవేషధారణలతో సందడి చేశారు. ఈ ఊరేగింపు సుభాష్‌నగర్ నుంచి ప్రారంభమై ప్రధాన వీధులైన రైల్వేకమాన్, పాత కలెక్టరేట్ చౌరస్తా, వీక్లీమార్కెట్ చౌరస్తా, గోల్‌హన్మాన్, పెద్దబజార్‌చౌరస్తా, వివేకానందచౌరస్తా మీదుగా బొడ్డెమ్మచెరువు వరకు సాగింది. బొడ్డెమ్మ చెరువు వద్ద చెరువు నీళ్లతో అయ్యప్పకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫిల్టర్‌బెడ్ వద్ద నిర్వహించిన మహాఅన్నప్రసాదంలో అయ్యప్పకు నైవేద్యం సమర్పించి భక్తులకు అన్నప్రసాదం అందచేశారు.

పూజలు నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే, మేయర్..

అరట్టు ఉత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారయణ, మేయర్ దండు నీతుకిరణ్‌లు పాల్గొని ప్రత్యేక పూజ లు చేశారు. అరట్టు ఉత్సవ శోభాయాత్రలో అయ్యప్ప మూర్తిని దర్శించుకుని పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ భక్తవత్సలం, కమిటీ ప్రతినిధులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే, నగర మేయర్

పిల్లలతో కలిసి ఉద్యోగుల సమ్మె



పిల్లలతో కలిసి సమ్మెలో పాల్గొన్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): తమ పిల్లలతో కలిసి సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. 16వ రోజు సమ్మెలో భాగంగా ఆదివారం జిల్లా పాత కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా తమ పిల్లలకు అక్కడే చదువులు చెప్పి తమ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజు, భూపేందర్‌లు మాట్లాడుతూ తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని లేదంటే తమతో పాటు తమ పిల్లలు కూడా రోడ్డున పడే పరిస్థితి ఉందని అన్నారు. 20 ఏళ్లుగా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్షా ఉద్యోగులు తక్కువ వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. ఈ దీక్షలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌లకు సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.

వ్యవసాయ కూలీలకు ఆసరా భృతి అందించాలి

కామారెడ్డిటౌన్,డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి):ఉపాధి కూలీలతో పాటు అన్ని రకాల వ్యవసాయకూలీలకు ఆసరా భృతి అందించాలని అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి పీ.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రూ.12 వేల ఆసరా భృతిని రూ.6వేల చొప్పున రెండువిడుతలుగా కూలీలకు ఈనెల 28 నుంచి ఇవ్వనున్నట్లు ప్రకటించడం హర్షించదగిన విషయమని తెలిపారు. కానీ100 రోజులు పనిచేసిన ఉపాధికూలీలకు అందిస్తామని ప్రకటించడం సరైంది కాదని అన్నారు. ఉపాధి కూలీలు కాకుండా వ్యవసాయరంగంలో కూడా అనేక పనులు చేసే కూలీలు ఉన్నారని వీరికి కూడా ఆసరా భృతిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.



కాకా చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న అదనపు డీసీపీ బస్వారెడ్డి

స్వాతంత్ర్యోద్యమంలో రాష్ట్ర సాధన స్ఫూర్తిని నింపారు

ఖిల్లా, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యోద్యమంలో వెంకటస్వామి(కాకా) పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నింపి పేదల పెన్నిధిగా పేరుగాంచారని అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి అన్నారు. ఇన్‌చార్జి పోలీసు కమిషనర్ సింధూశర్మ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కాకా వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో కాకా చిత్రపటానికి అదనపు డీసీపీ బస్వారెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాల కోసం అనునిత్యం ప్రతి ఒక్కరూ కష్టపడాలని, భావితరాల కోసం బంగారు బాట వేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యాక్రమంలో సీసీఆర్‌బీ ఇన్స్‌పెక్టర్ సతీష్‌కుమార్, ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్, రిజర్వు ఇన్స్‌పెక్టర్ సతీష్‌కుమార్, తిరుపతి, శ్రీనివాస్, పోలీసు కార్యాలయ సిబ్బంది సిఎస్‌బీ సిబ్బంది ఐటీకోర్ సిబ్బంది. కాంప్లైంట్ సెల్ సిబ్బంది, పోలీసు కమాండ్ కంట్రోల్‌రూమ్ సిబ్బంది, సెంట్రల్ కంప్లైంట్‌సెల్ సిబ్బంది హాజరయ్యారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): సిపిఐ వందవ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సుధాకర్ హాజరై మాట్లాడుతూ ఈనెల 26న సిపిఐ వంద సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వీటిని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 1925 డిసెంబర్ 26న ఖాన్‌పూర్‌లో ఏర్పాటై ఇప్పటికీ ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూనే ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు అన్నిచోట్ల ఆవిర్భావ వేడుకలను జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నగర కమిటీ నాయకులు ఓమయ్య, నర్సింగరావు, రఘురాం, ఇమ్రాన్‌అలీ, ముత్యాలు, హన్మాండ్లు, అనిల్, రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

● రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం వినతి

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు సురేష్ ఆదివారం జిల్లా పర్యటనకు వచ్చిన వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎన్నికైన సురేష్ మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నుంచి ప్రధానోపాధ్యాయులను బాధ్యులుగా కాకుండా ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆయనతో పాటు డిసిఈబి సెక్రెటరీ సీతయ్య కూడా మంత్రిని కలిశారు.

ఘనంగా శారదమాతా జయంతి

నిజామాబాద్ కల్చరల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): స్వామివివేకనందా గురువిణిగ పూజించే శారదమాత జయంతి ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో భాగంగా శారదమాత చిత్రపటానికి పూలమాల వేసి పూజించారు. జిల్లా కేంద్రంలోని శివాజీనగర్‌లో రామకృష్ణపరమహంస శిశ్యులు ఎస్‌ఎన్.చారి శారదమాత చిత్రపటానికి పూలమాల వేసి ఆరాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి మహిళలకు శారదమత జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు శారదమాత సాహిత్యాన్ని చదివితే ఎన్నో సమస్యలను సులువుగా అధికమించవచ్చన్నారు. అనంతరం భక్తులు శారదమాత రచించిన భక్తిపాటలను ఆలపించారు. ఈకార్యక్రమంలో సముద్రాలశ్రీనివాసచార్య, మధుసూధనచార్య, శశిరేఖ, తదితరులు పాల్గొన్నారు.



. పూజలు చేస్తున్న భక్తులు



ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు

మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వం కృషి

● రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

రెంజల్, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రతి పేదవారికి మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, పల్లెల నుంచి పట్టణాల వరకు ఆరోగ్య ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించేందుకే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రూ.1.56కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం, సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, సామాజిక భద్రత ప్రజలకు కల్పించాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గనిర్దేశంలో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. ఇందులో భాగంగానే ఆయా ప్రాంతాల అవసరాలను బట్టి ఆరోగ్య ఉప కేంద్రాలు, పీహెచ్‌సీలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులను ఏర్పాటు చేస్తూ పీహెచ్‌సీలను పీహెచ్‌పీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్రంలో 300పై చిలుకు హెల్త్ సబ్ సెంటర్లు, 170వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించామన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రానికి ఎటువంటి అవసరాలు ఉన్నా పరిష్కరించేందుకు తాను ముందుంటానని మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తారని, ఆయన నియోజకవర్గంలో ఆసుపత్రి ప్రారంభించడానికి రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మాజీమంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి పేదోడికి వైద్యం అంటే కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తుకు వస్తుందని, రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. వైద్యం అంటే ముందుగా గుర్తించుకువచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.. రెంజల్ ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని 1.56లక్షలతో ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషన్ సభ్యుడు గడుడు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

● అధ్యక్ష, కార్యదర్శులుగా రమేష్, గంగాధర్



రమేష్



గంగాధర్

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా రమేష్, గంగాధర్‌లు ఎన్నికయ్యారు. ఆదివారం మల్లుస్వరాజ్యం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన ఆరవ జిల్లా మహాసభ సందర్భంగా వచ్చే రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వెంకట్ హాజరయ్యారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందని ప్రతియేటా ఒక్కో శాతం బడ్జెట్‌ను తగ్గిస్తూ గత తొమ్మిదేళ్లలో 14 శాతం నుంచి 6 శాతానికి బడ్జెట్‌ను పరిమితం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన కేవలం 7 శాతం కేటాయించారని అన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. నూతన అధ్యక్షుడిగా ఓ.రమేష్, ప్రధాన కార్యదర్శిగా జి.గంగాధర్, ఉపాధ్యక్షులుగా మల్లేష్, శకుంతల, కోశాధికారిగా రాజారాం, కార్యదర్శులుగా జనార్దన్, సాయన్న, ఆనందం, పద్మావతి, బాబులు, రాజు, శ్రీనివాస్, గంగాధర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా లక్ష్మణ్, సభ్యులు రఘు, రాజేశ్వర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి డి.సత్యానంద్, తదితరులు పాల్గొన్నారు.

నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలు బంద్

ఇందల్వాయి, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఈనెల 28 నుంచి 31 వరకు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలు అందుబాటులో ఉండవని ఎల్లారెడ్డిపల్లి బ్యాంకు మేనేజర్ నాగరాజు తెలిపారు. మండలంలోని ఘన్పూరం, ఎల్లారెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న బ్యాంకు సేవలు బ్యాంకు యూపీఐ, ఏటీఎం, మొబైల్ బ్యాంకింగ్, నెట్‌బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని బ్యాంకు మేనేజర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ వరంగల్‌ను తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం చేస్తున్నందున నాలుగురోజుల పాటు సేవలు ఉండవన్నారు.

మంత్రికి స్వాగతం పలికిన రెవెన్యూ, టీఎన్‌జీవోస్ నాయకులు

నిజామాబాద్ అర్బన్, డిసెంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా పర్యటనకు వచ్చిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలకు ఆదివారం కలెక్టరేట్‌లోని హెలిపాడ్ వద్ద జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నాయకులు, టిఎన్‌జివో నాయకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం, శాలువాతో వారికి సాధరంగా ఆహ్వానించారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రమణ్ రెడ్డి, ప్రశాంత్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుమన్, శేఖర్, తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న రెవెన్యూ, టీఎన్‌జీవోస్ నాయకులు

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్ (10 గ్రా.)	వెండి (10 గ్రా.)
రూ.78900	రూ.72800	రూ.920

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్ర్కీన్-1 : పుష్ప-2 (10.00, 2.05, 6.10)
: ముఫాసా (ఇంగ్లీష్ 3డి) (10.15)
స్ర్కీన్-2 : ముఫాసా (తెలుగు 3డి) (10.10, 1.00)
: పుష్ప-2 (3.50, 10.45)
: ముఫాసా (ఇంగ్లీష్ 3డి) (7.55)
స్ర్కీన్-3 : విడుదల-2 (10.00)
: బచ్చలమల్లి (1.35, 7.30, 10.30)
: యుఐ (4.35)
స్ర్కీన్-4 : బచ్చలమల్లి (10.25)
: యుఐ (1.25, 7.55)
: విడుదల-2 (4.20, 10.50)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్ర్కీన్-1 : బచ్చలమల్లి (10.20)
: విడుదల-2 (1.10)
: యుఐ (4.25, 10.35)
: పుష్ప-2 (7.00)
స్ర్కీన్-2 : విడుదల-2 (10.10, 7.35)
: యుఐ (1.20)
: పుష్ప-2 (4.00)
: ముఫాసా (తెలుగు 3డి) (10.30)
స్ర్కీన్-3 : ముఫాసా (తెలుగు 3డి) (11.00, 5.00, 7.35)
: పుష్ప-2 (1.10, 10.00)

దేవి : బచ్చలమల్లి (11.00, 2.00, 6.00, 9.00)
నటరాజ్ : విడుదల-2 (11.15, 2.15)
: ముఫాసా (6.15, 9.15)
విజయ్ : పుష్ప-2 (10.00, 2.00, 6.00, 10.00)
లలితామహల్:
యుఐ (11.15, 2.15)
: విడుదల-2 (6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్